క్లుప్తంగా

నిత్య చైతన్య స్ఫూర్తి జార్జిరెడ్డి



తొర్రూరు/మహబూబాబాద్ రూరల్/గార్ల: దోపిడీ, పీడనలు లేని సమాజ నిర్మాణమే లక్ష్యంగా పోరాడి అమరుడైన విప్లవ ధృవతార జార్జిరెడ్డి నిత్య చైతన్య స్ఫూర్తి అని పలువురు నాయకులు అన్నారు. జార్జిరెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి, పీడీఎస్‌యూ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి పైండ్ల యాకయ్య, పీడీఎస్‌యూ మండల ప్రధాన కార్యదర్శి మహేష్, నాయకులు పాల్గొన్నారు.

శతాధిక వృద్ధుడి మృతి



గార్ల: మండలంలోని బుద్దారం గ్రామానికి చెందిన దొడ్డ గోపయ్య(110) ఆదివారం మృతి చెందాడు. గోపయ్యకు భార్య లింగమ్మతోపాటు ఆరుగురు కుమార్తెలు, ముగ్గురు కుమారులు ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో 'విషు' వేడుకలు

కేసముద్రం: మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో కేరళ సంప్రదాయం ప్రకారం నూతన సంవత్సర వేడుకలకు అనుగుణంగా విషు పర్వదినోత్సవాన్ని ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పలు కూరగాయలతో పూజలు నిర్వహించారు.

ఎన్నికలకు ప్రజలు సహకరించాలి

డోర్నకల్: పార్లమెంటు ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని డోర్నకల్ సీఐ బి.ఉపేందర్‌రావు కోరారు. మండలంలోని వెన్నారం గ్రామంలో ఆదివారం కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ.. గ్రామాల్లో అక్రమ వ్యాపారాలపై ఉక్కుపాదం మోపుతున్నామని తెలిపారు. పట్టణంతోపాటు గ్రామాల్లో నిత్యం పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామని, ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అన్నిరకాల చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్సై సంతోష్‌రావు పాల్గొన్నారు.

ఆలయ వార్షికోత్సవం

గూడూరు: మండల కేంద్రంలో సనాతన శివాలయానికి అనుబంధంగా నిర్మించిన బద్దిపోచమ్మ దేవాలయ తృతీయ వార్షికోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మూడు సంవత్సరాల క్రితం గూడూరు సమీప పాకాలవాగు ఒడ్డున స్థల దాత బీరం శ్రీపాల్‌రెడ్డి, సనాతన శివాలయ చైర్మన్ డాక్టర్ ఏపూరు రవీందర్‌రెడ్డి, గ్రామస్తుల సహకారంతో బద్దిపోచమ్మ ఆలయం నిర్మించారు. ప్రతీ ఇంటి నుంచి బిందెడు నీళ్లతో అమ్మవారికి జలాభిషేకం నిర్వహించారు.

ఉల్లెపల్లిలో..

మరిపెడ రూరల్: మరిపెడ మండలం ఉల్లెపల్లి గ్రామం శ్రీ సీతారాముల ఆలయంలో ప్రథమ వార్షికోవత్సవాన్ని రెండు రోజులపాటు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం రామాలయ ఆవరణంలో ఆంజనేయ స్వామి విగ్రహాన్ని వేద మంత్రోచ్ఛారణల మధ్య పండితులు ప్రతిష్ఠించారు. సాయంత్రం ముత్యాలమ్మ తల్లికి మహిళలు బోనాలు సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు. కార్యక్రమంలో ప్రభాకర్, సునీత పాల్గొన్నారు.

ఘనంగా లక్ష్మక్క జాతర

గూడూరు: మండలంలోని అప్పరాజ్‌పల్లి, గుండెంగ గ్రామాలలో ఉగాది తరువాత వచ్చే ఆదివారం లంబాడ గిరిజనులతోపాటు గ్రామస్తులు లక్ష్మక్క జాతరను వైభవంగా నిర్వహించారు. జాతరకు బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షురాలు, ఎంపీ అభ్యర్థి మాలోతు కవిత హాజరై ప్రత్యేక పూజలు చేశారు.

చెరువులో మునిగి ఆవు మృత్యువాత

తాతా, మనువడిని కాపాడిన గొర్రెలకాపరి

కేసముద్రం: పశువుల దాహార్తి తీర్చేందుకు ఓ రైతు ఎడ్లబండితో సహా చెరువు వద్దకు వెళ్లాడు. ఈ క్రమంలో చెరువులోని గుంతలో మునిగి ఆవు మృత్యువాత పడగా తాతామనుమడు ప్రాణాలతో బయటపడ్డాడు. ఈ ఘటన ఆదివారం మండలంలోని తాళ్లపూసపల్లిలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఐలయ్య తన మనువడితో కలిసి ఎడ్లబండిపై పొలం వద్దకు వెళ్తున్నారు. ఈ పశువుల దాహార్తి తీర్చేందుకు సమీపంలో ఉన్న చెరువు వద్దకు బండితో సహా వెళ్లాడు. ఈ క్రమంలో ఎడ్లు చెరువులోని గుంతలో మునిగాయి. వాటితోపాటు బండిపై ఉన్న ఐలయ్య, తన మనువడు నీట మునుగుతుండగా గమనించిన గొర్రెలకాపరి విజయ్ హుటాహుటిన చేరుకుని ఎడ్లకు ఉన్న తాళ్లను తొలగించాడు. దీంతో ఆ రెండు ఎడ్లు బయటకు వచ్చాయి. నీటిలో పడిన ఐలయ్య, తన మనుమడిని రక్షించి బయటకు తీశాడు. ఈ క్రమంలో ఆ ఎడ్ల బండి నీటిలో కూరుకుపోగా ఆ బండికి వెనుక కట్టిన ఆవు చెరువు నీటిలో మునిగి మృతి చెందింది.

ఆదర్శప్రాయుడు అంబేడ్కర్

మహబూబాబాద్ రూరల్: నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్, బలరాంనాయక్, తదితరులు



తొర్రూరు: అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి దయాకర్‌రావు, తదితరులు



నెహ్రూసెంటర్: అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎల్లయ్య, తదితరులు



మహబూబాబాద్ అర్బన్: అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్, తదితరులు



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలు జిల్లా వ్యాప్తంగా ఆదివారం వివిధ పార్టీల, సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈమేరకు అంబేడ్కర్ విగ్రహాలకు, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు మాట్లాడుతూ.. అంబేడ్కర్ ఆదర్శనీయుడని, అంబేడ్కర్ ఆలోచన విధానాన్ని బావితరాలకు అందించాలన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



మహబూబాబాద్ రూరల్: నివాళులర్పిస్తున్న అడిషనల్ ఎస్పీ చెన్నయ్య, డీఎస్పీ తిరుపతిరావు



కురవి: నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ వెంకటరెడ్డి



గార్లలో ..



కేసముద్రంలో..



మహబూబాబాద్ అర్బన్: అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఉపాధ్యాయులు



గూడూరు: అప్పరాజ్‌పల్లిలో నివాళులర్పిస్తున్న ఎంపీ కవిత



తొర్రూరు రూరల్: గుర్తూరులో..



మరిపెడ రూరల్: ఆనెపురంలో..



డోర్నకల్‌లో..



కొత్తగూడ: నివాళులర్పిస్తున్న ప్రజాసంఘాల నాయకులు



నెల్లికుదురులో..



చిన్నగూడూరులో..



నర్సింహులపేట: జయపురంలో..



కురవి: సీరోలు మండలం ఉప్పరిగూడెంలో..



బయ్యారం: నివాళులర్పిస్తున్న సీఐ రవికుమార్



మరిపెడలో..



పెద్దవంగరలో..



దంతాలపల్లి: మండలకేంద్రంలో..



గంగారంలో..

రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలి

నెహ్రూసెంటర్: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్ఫూర్తితో రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించి రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథిరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశంలో కులమత తారతమ్యం లేకుండా సమాజంలో అంటరానితనం నిర్మూలనకు కృషి చేసిన మహనీయుడు అంబేడ్కర్ అని కొనియాడారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమిని గెలిపించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సీపీఐ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బి.అజయ్‌సారథిరెడ్డి, పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, సాంబలక్ష్మీ, శ్రావణ్, రవీందర్, శ్యాం, పాల్, శ్రీనాథ్, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న విజయసారథిరెడ్డి

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

మరిపెడ రూరల్: బైక్ అదుపు తప్పి కింద పడగా ఓ యువకుడికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని స్టేజితండా గ్రామ పంచాయతీ పరిధిలోని కుడియాతండా సమీపంలోని వరంగల్–ఖమ్మం హైవే రోడ్డుపై ఆదివారం చోటు చేసుకుంది. మండలంలోని దంటకుంటతండా గ్రామ పంచాయతీకి చెందిన జాటోతు కుమార్ అనే యువకుడు పని నిమిత్తం ఆనెపురం స్టేజి వద్దకు వెళ్లి తిరిగి వస్తున్నాడు. ఈక్రమంలో బైక్ అదుపు తప్పి కిందపడ్డాడు. దీంతో తలకు తీవ్రగాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం క్షతగాత్రుడిని 108లో మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

కాంగ్రెస్‌తోనే ఇందిరమ్మ రాజ్యం

మహబూబాబాద్ రూరల్: ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్ పాలనలోనే సాధ్యమవుతుందని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ అన్నారు. మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని శనిగపురం పదో వార్డుకు చెందిన బానోత్ రెడ్యానాయక్, మరికొంతమంది ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన చేరికల సందర్భంగా ఎమ్మెల్యే మురళీనాయక్, ఎంపీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి వారందిరికి కండువాలుకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు భుక్యా శ్రీను నాయక్, బానోత్ హరిసింగ్ నాయక్, అర్బన్ కాంగ్రెస్ అధ్యక్షుడు అంజయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, రాములునాయక్, భగ్గు నాయక్, భాస్కర్ నాయక్ పాల్గొన్నారు.



కండువా కప్పుతున్న ఎమ్మెల్యే మురళీనాయక్

'ఎస్సీ వర్గీకరణ హామీ నెరవేర్చని బీజేపీ'



మాట్లాడుతున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

తొర్రూరు: కాంగ్రెస్‌తోనే దళిత వర్గాలకు న్యాయం జరుగుతుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. డివిజన్ కేంద్రంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేడ్కర్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అంబేడ్కర్ దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ దళితుల సంక్షేమానికి పాటుపడుతుందని, ఎందరో దళితులకు అవకాశాలు కల్పించిందని, భవిష్యత్‌లోనూ కల్పిస్తుందన్నారు. దళిత వ్యతిరేక పార్టీ బీజేపీ అని, పార్టీని నమ్మే పరిస్థితిలో దళితులు లేరన్నారు. ఎస్సీ వర్గీకరణ చేస్తామంటూ బీజేపీ ఇచ్చిన హామీ వట్టిదేనని, పార్టీకి చిత్తశుద్ధి ఉంటే గత పదేండ్లలో ఎందుకు వర్గీకరణ చేయలేదన్నారు. రాజ్యాంగానికి బీజేపీ తూట్లు పొడుస్తుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, ఆయా పార్టీల నాయకులు నర్సయ్య, అచ్చిరెడ్డి, వెంకన్న, సోమయ్య, సోమిరెడ్డి, యాకేందర్, ఉపేందర్ పాల్గొన్నారు.

'గేట్లు తెరిస్తే బీఆర్‌ఎస్ ఖాళీ'

తొర్రూరు: కాంగ్రెస్ గేట్లు తెరవకముందే బీఆర్‌ఎస్ నాయకులు పార్టీలో చేరుతున్నారని, ఇక గేట్లు తెరిస్తే ఆ పార్టీ ఖాళీ కావడం ఖాయమని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి తెలిపారు. మండలంలోని చెర్లపాలెం గ్రామ బీఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. ఆదివారం డివిజన్ కేంద్రంలో కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి 50వేల మెజార్టీ తగ్గకుండా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు తిరుపతిరెడ్డి, సంతోష్, నాగిరెడ్డి, యాకూబ్‌రెడ్డి, మహేందర్ పాల్గొన్నారు.



కండువా కప్పుతున్న ఝాన్సీరెడ్డి

సంక్షిప్త సమాచారం

సీఎంపై దాడి దుర్మార్గం

మహబూబాబాద్ రూరల్/బయ్యారం: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డిపై విజయవాడలో జరిగిన దాడిని తెలంగాణ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఖండిస్తున్నామని వైఎస్సార్ అభిమాని గార్లపాటి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దారుణానికి ఒడిగట్టిన నిందితులు ఎవరైనా సరే త్వరలో పట్టుకుని శిక్షించాలని పోలీసులను కోరారు.

వ్యక్తి అదృశ్యం



సారయ్య (ఫైల్)

కేసముద్రం: మండలంలోని కోమటిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు చిర్రగోని సారయ్య అమీనాపురం గ్రామంలో కొన్ని సంవత్సరాలుగా కుటుంబ సభ్యులతో అద్దెకు ఉంటున్నాడు. ఈ క్రమంలో ఆదివారం తెల్లవారుజామున ఇంటి నుంచి బయటకు వెళ్లిన సారయ్య తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎవరికైనా కనిపిస్తే సమాచారం అందించాలని కుమారుడు చిర్రగోని శ్యాంప్రసాద్ తెలిపాడు.

ఆర్థికసాయం

మహబూబాబాద్ రూరల్/గూడూరు: శ్రీలక్ష్మిగణపతి డ్రెస్సెస్ నిర్వాహకుడు రాజు ప్రమాదంలో గాయపడి ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉండగా మహబూబాబాద్ రెడిమేడ్ డ్రెస్సెస్ అసోసియేషన్ వ్యాపారస్తులు కలిసి రూ.40వేలు సేకరించి గూడూరు మండలం కొమ్ములవంచ గ్రామంలో గల రాజు ఇంటికి వెళ్లి ఆదివారం ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ బాధ్యులు భోనగిరి గిరిధర్ గుప్తా, పొద్దుటూరి సత్యనారాయణ, వంగ యోగి, పయ్యావుల కిరణ్, సోమ కోటి, కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

నేడు సీపీఐ విస్తృత స్థాయి సమావేశం

నెహ్రూసెంటర్: సీపీఐ మహబూబాబాద్ అర్బన్ విస్తృతస్థాయి సమావేశం నేడు జిల్లా కేంద్రంలోని వీరభవన్‌లో జరగనుందని పార్టీ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్, సహాయ కార్యదర్శి రేషపల్లి నవీన్ ఆదివారం తెలిపారు.

ఐక్యతతోనే సమస్యల పరిష్కారం

తొర్రూరు: ఐక్యతతోనే ఆర్‌ఎంపీల సమస్యలు పరిష్కారమవుతాయని ఆర్‌ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ మండల గౌరవ అధ్యక్షుడు సింగారపు భీమయ్య, మండల అధ్యక్షుడు ధర్మారపు హన్మంతు ఆదివారం తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రాజమౌళి, వెంకటేష్, యాకయ్య, నజీర్, అనిల్, శ్రీధర్ పాల్గొన్నారు.

భిక్షం పాత్ర మరువలేనిది

గార్ల: పేదప్రజల కోసం విప్లవపార్టీ పక్షాన నిర్వహించిన పోరాటాల్లో మార్తి భిక్షం పాత్ర మరువలేనిదని న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అన్నారు. మండలంలోని మద్దివంచలో ఆదివారం నిర్వహించిన భిక్షం వర్ధంతి కార్యక్రమంను ఉద్దేశించి ఆయన మాట్లాడారు.

గుడుంబా స్థావరాలపై దాడులు

డోర్నకల్: మండలంలోని టేకులతండాలో ఆదివారం డోర్నకల్ పోలీసులు గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. పలు ఇళ్లలో గుడుంబా తయారీ కోసం సిద్ధం చేసిన 300 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి 10 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు. తండాకు చెందిన ఇస్లావత్ బిక్షం, బానోత్ కంసాలి, భూక్యా తిత్రిలపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తిరుపతి తెలిపాడు.

ఒకరిపై కేసు నమోదు

దంతాలపల్లి: మండలకేంద్రంలో 8లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకొని 500 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి ఒకరిపై కేసు నమోదు చేసిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మండల కేంద్రం శివారులో గల గోప్యా తండాలో తనిఖీలు నిర్వహించే క్రమంలో తండాకు చెందిన గుగులోత్ నాగరాజ్ ఇంట్లో సోదాలు నిర్వహించామన్నారు. నాగరాజ్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కరుణాకర్ తెలిపారు.

మహనీయుల జీవితం స్ఫూర్తిదాయకం



నెహ్రూసెంటర్: మహనీయుల చరిత్రను ప్రతీ ఒక్కరు తెలుసుకోవాలని గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ కిషన్ నాయక్ అన్నారు. అంబేడ్కర్, పూలే, నారాయణగురు, సాహూ మహరాజ్, పెరియార్ పుస్తకాలను జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో సిబ్బందికి ఆదివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యులు వెంకట్రాములు, జగదీశ్వర్, రమేష్, కుర్ర మహేష్, బానోత్ రవీందర్ పాల్గొన్నారు.

కార్యకర్తలు ధైర్యంగా ఉండాలి

కురవి: కురవి, సీరోలు మండలాల్లోని బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన కురవి జెడ్పీటీసీ బండి వెంకటరెడ్డి వర్గీయులు ఆదివారం కురవిలోని వెంచర్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. జెడ్పీటీసీ బండి వెంకటరెడ్డి అనుచరులుగా ఉన్న రెండు మండలాల్లోని ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, ముఖ్య నాయకులు ఆయన ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. బీఆర్‌ఎస్‌లో మాజీ మంత్రి సత్యవతిరాథోడ్ వర్గీయులుగా ఉన్న వీరంతా సమావేశం పెట్టడం చర్చకు దారితీసింది. నాయకులు, కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని, అండగా ఉంటానని, ఏ నిర్ణయం తీసుకున్న సమష్టిగా నిర్ణయం తీసుకుందామని జెడ్పీటీసీ వెంకట్‌రెడ్డి అన్నారు. దీంతో నాయకులందరు జెడ్పీటీసీ బండి వెంకటరెడ్డి నిర్ణయం మేరకు నడుచుకుంటామని తేల్చిచెప్పడం విశేషం. అయితే ఈ సమావేశంపై బీఆర్‌ఎస్‌లోని కొందరు నాయకులు, కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఆరా తీశారు. వెంకటరెడ్డి ఏ నిర్ణయం తీసుకుంటారా? అని ఆరా తీసి పలువురికి ఫోన్‌లు సైతం చేశారు. కాంగ్రెస్‌లోకి వెళ్తారా? బీజేపీలోకి వెళ్తారా? అని ఆయా పార్టీల నాయకులు నిఘా పెట్టారు.

ప్రశ్నిస్తే దాడులు చేస్తారా?

తొర్రూరు: అధికార పార్టీ ఆగడాలపై ప్రశ్నిస్తే దాడులు చేస్తారా అని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రశ్నించారు. స్థానిక ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మడిపల్లి బీఆర్‌ఎస్ కార్యకర్త ఎండీ అక్బర్‌ను మాజీ మంత్రి దయాకర్‌రావు పరామర్శించారు. అనంతరం దయాకర్‌రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రతిపక్ష పార్టీల నేతలపై కక్ష సాధింపు చర్యలు కొనసాగుతున్నాయన్నారు. కాంగ్రెస్ నేతలు భౌతిక దాడులకు పాల్పడటం సరైంది కాదన్నారు. మడిపల్లి చెరువులోని రేగడి మట్టిని వ్యవసాయ భూమిలో పోసుకున్న కారణంగా కార్యకర్తపై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడం దారుణమన్నారు. నిందితులపై చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో ఆందోళనలు చేపడతామన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, నాయకులు రామసహాయం కిషోర్‌రెడ్డి, రామలింగం, బీఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు.